1St
Happy Work Anniversary.
Year

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 233 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 22 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 233 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 22 July 2025 PAGES : 8 PRICE : 3/-

# బిగ్‌బాస్ జగనే



- అంతిమ లబ్ధిదారు ఆయనే
- వైకాపా ముఠాను తెరవెనక నడిపింది మాజీ ముఖ్యమంత్రే
- ప్రతి నెలా రూ.50-60 కోట్ల ముడుపులు
- ఐదేళ్లలో మొత్తం రూ.3,500 కోట్లపైనే రాజ్ కెసిరెడ్డి నుంచి మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, గోవిందప్ప బాలాజీలకు
- ఆ ముగ్గురి నుంచి జగన్‌కు చేరవేత
- ముడుపుల సొత్తులో రూ.200-300 కోట్లు ఎన్నికల్లో ఖర్చు
- ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలకు ముడుపుల సొత్తు
- భారీ మొత్తంలో సొమ్ము దుబాయ్‌కు తరలింపు
- ప్రాథమిక అభియోగపత్రంలో వెల్లడి

2

## ఈ రంగంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే మన టార్గెట్

'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సమీక్ష

అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)

ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో, ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నూతనంగా రూపొందించిన 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

రాయలసీమలోని శ్రీసిటీ, హిందూపూర్, కొప్పర్తి వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని, ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 2025-30 మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆయన నిర్దేశించారు.

**'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరేలా నూతన పాలసీ**

అధికారులు వివరించిన వివరాల ప్రకారం, దేశీయంగా ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించి, ఉత్పత్తిని పెంచడం, ఎగుమతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేశారు. గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని, ఈ రంగంలో భారీ డిమాండ్ ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో 'ఆత్మ నిర్భర్' మరియు 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఏపీలో భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని, ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించడం కీలకమని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని, పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి -మిగతా 2లో

## మేడిన్ ఇండియా ఆయుధాల వైపు.. ప్రపంచం చూపు 'ఆపరేషన్ సిందూర్'పై మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 21)

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలుమరికాసేపట్లో ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు హాజరయ్యేందుకు పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ మీడియాతో మాట్లాడారు. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్ర, 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రధాని ప్రస్తావించారు.

"ఆపరేషన్ సిందూర్‌లో మన దేశ సైనికుల సత్తా చూశాం. అందులో వందశాతం లక్ష్యాలను సాధించాం. కచ్చితమైన లక్ష్యంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం. ఈ ఆపరేషన్‌తో మేడిన్ ఇండియా సైనిక సామర్థ్యం, గొప్పతనం ఏంటో ప్రపంచం చూసింది. ఈ మధ్య కాలంలో నేను ఎవరిని కలిసినా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడుతున్నారు. మన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోంది దేశ ప్రగతి కోసం అందరూ కలిసి నడవాల్సిన సమయమిది. ఉగ్రవాదం, నక్సలిజాన్ని తుదముట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి" అని మోదీ వెల్లడించారు.ఆపరేషన్ సిందూర్‌పై మన ఎంపీలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో పర్యటించి వివరించారని ప్రధాని గుర్తు చేశారు. పాక్ దుష్ట చర్యలను అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టారని అన్నారు. తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని వేడుక చేసుకోవాలన్నారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఐక్యత చాలా అవసరమని.. ఎంపీలు, రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చారు. -మిగతా 2లో

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ-అమరావతి డిక్లరేషన్‌ను విడుదల చేసిన సీఎం చంద్రబాబు

2030 నాటికి అమరావతిని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్

రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పడమే డిక్లరేషన్ ఉద్దేశం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)

గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ-అమరావతి డిక్లరేషన్‌ను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి అమరావతిని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పడమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమని స్పష్టం చేశారు. -మిగతా 2లో



2

## రాయలసీమకు జగన్ చేసిందేమీ లేదు: మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

## కాంగ్రెస్‌ది 'ఎమర్జెన్సీ'.. భాజపాది సూపర్ ఎమర్జెన్సీ మమతా బెనర్జీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 21)

పశ్చిమ బెంగాల్‌పై భాజపా, ఎన్నికల సంఘం కలిసి కుట్ర చేస్తున్నాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి బెంగాలీలను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. తృణమూల్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో ఆమె ప్రసంగిం చారు. భాజపా పాలిత రాష్ట్రాల్లోని బెంగాలీ ప్రజలను వేధిస్తున్నారని, నిర్బంధ శిబిరాల్లో ఉంచుతున్నారని ఆరోపించారు. కేంద్రం నుంచి భాజపాను గద్దె దించేంత వరకు పోరాటం చేస్తామని అన్నారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని బెంగాల్ ప్రజలు ఎందుకు వేధింపులకు గురవుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు." ప్రధానంగా భాజపా పాలిత రాష్ట్రాల్లోని మహిళలు వేధింపులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి ఘటనలపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సి ఉంది. బెంగాల్‌లో అధికార మార్పిడి జరిగితే అభివృద్ధి ఏంటో -మిగతా 2లో



## రెండో దశ భూసమీకరణపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి నిర్ణయం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)

రాజధాని రెండో దశ భూ సమీకరణపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించారా అని గత కేబినెట్ మీటింగ్‌లో సీఎం అడిగారని తెలిపారు. ఒకట్రెండు రోజుల్లో భేటీ అయి రెండో దశ భూసమీకరణపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రెండో దశ భూసమీకరణపై నిర్ణయం తీసుకుని వచ్చే కేబినెట్ సమావేశంలో పెడతామని వివరించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు 12 టవర్లలో 288 క్వార్టర్లు డిసెంబర్ నాటికి పూర్తవుతాయని తెలిపారు. మంత్రులు, జడ్జీల క్వార్టర్లు వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి వస్తాయన్నారు. అమరావతిలో నిర్మాణంలో ఉన్న భవనాలను మంత్రి పరిశీలించారు.



## జగన్ దోచుకున్న రూ.3500 కోట్లకు రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేయాలి: యనమల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)

ఏపీ మద్యం కుంభకోణంలో జగన్ దోచుకున్న రూ.3500 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేయాలని లేదా కొత్త చట్టం తీసుకురావాలని తెలుగుదేశం సీనియర్ నేత యనమల రామకృష్ణుడు సూచించారు. హత్య చేసే వ్యక్తి కంటే ఆర్థిక నేరస్థుడు చాలా ప్రమాదకరమని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని గుర్తుచేశారు.3,500 కోట్ల రూపాయల మద్యం కుంభకోణంలో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే.. ప్రధాన లబ్ధిదారుడు జగనే అని యనమల అన్నారు.

ప్రజలను మోసం చేసిన వారిని న్యాయ విచారణతో పాటు ప్రజాకోర్టులోకి తీసుకురావాలని సూచించారు. తద్వారానే ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎన్నికల్లో ప్రజలు వారిని శిక్షించగలరని తెలిపారు. కక్షపూరిత కేసని వైకాపా నేతలు చెప్పటం నేరం నుంచి తప్పించుకునేందుకే అని అన్నారు. తప్పుడు మార్గాన్ని అనుసరించే వాళ్లు.. శిక్ష నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. జగన్ నేతృత్వంలో చాలా మంది ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మింగేసి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడ్డారని మండిపడ్డారు.



# బిగ్‌బాస్ జగనే

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)

వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారు నాటి సీఎం జగనేనని స్పష్టమైపోయింది. మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి కొల్లగొట్టిన ముడుపుల సొమ్ము చివరిగా జగన్‌కే చేరిందని వెల్లడైంది. ప్రధాన నిందితుడు (ఏ-1) రాజ్ కెసిరెడ్డి ప్రతినెలా రూ.50-60 కోట్లు వసూలుచేసి ఆ మొత్తాన్ని వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి (ఏ-4), నాటి వైకాపా నేత విజయసాయిరెడ్డి (ఏ-5), భారతి సిమెంట్స్ డైరెక్టర్, జగన్ సతీమణి భారతి తరఫున ఆర్థిక వ్యవహారాలు చూసే గోవిందప్ప బాలాజీకి (ఏ-33) అందజేసేవారని, వారు ఆ సొత్తును ఎప్పటికప్పుడు జగన్‌కు చేర్చేవారని తేలింది. ఇలా రూ.3,500 కోట్ల మేర కొల్లగొట్టినట్లు వెలుగుచూసింది. దీన్నిబట్టి ఈ మొత్తం కుంభకోణమంతా జగన్ కోసం, ఆయనకు అత్యంత సన్నిహితులైన వ్యక్తుల ద్వారానే జరిగినట్లు తేటతెల్లమైపోయింది. ముడుపుల సొత్తులో కొంత మొత్తాన్ని గత ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులకు అందజేసి, ఓట్లు కొనుగోలు చేసినట్లు వెలుగుచూసింది. మద్యం స్కాం కేసులో సిట్ దాఖలుచేసిన 305 పేజీల ప్రాథమిక అభియోగపత్రం ఆదివారం వెలుగుచూసింది. అందులోని అంశాల్ని విశ్లేషిస్తే... ఈ వైకాపా మద్యం ముఠాను తెరవెనక నుంచి నడిపించిన 'బిగ్‌బాస్' జగనేనని స్పష్టమైపోయింది. పలుకుబడిని అడ్డం పెట్టుకుని బెదిరింపులకు పాల్పడి సొమ్ము కొల్లగొట్టినట్లు సిట్ తేల్చింది.

**కొల్లగొట్టేందుకు వీలుగా..** 2019లో జగన్ అధికారంలోకి రాగానే ముడుపులు కొల్లగొట్టేందుకు వీలుగా నూతన మద్యం విధానం రూపకల్పన, అందుకోసం నిర్వహించిన సన్నాహక సమావేశాలు, ఈ కుట్ర అమలుకు అనుసరించిన విధానం, ముడుపులు చెల్లించిన బ్రాండ్లకు అత్యధికంగా సరఫరా ఆర్డర్లు ఇవ్వడం, ముడుపులివ్వడానికి నిరాకరించిన కంపెనీలకు అసలు ఆర్డర్లే ఇవ్వకుండా మార్కెట్ నుంచి తరిమేయడం, ముడుపుల సొమ్ము వసూలు కోసం అనుసరించిన విధానం, ఆ సొమ్ము ఎవరెవరికి, ఎలా చేరింది? డొల్ల కంపెనీల ద్వారా దాన్ని ఎలా మళ్లించారు? గత సార్వత్రిక ఎన్నికల్లో ఎలా ఖర్చుచేశారు? హవాలా ద్వారా దుబాయ్‌కి ఎలా తరలించారు? ఈ డబ్బుతో ఎంత విలాసవంతమైన జీవితాన్ని గడిపారు? విదేశాల్లో ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు? ముడుపుల సొమ్ము దాచిన డెన్‌లు ఎక్కడెక్కడున్నాయి? తదితర వివరాలన్నింటినీ ఈ అభియోగపత్రంలో సిట్ పేర్కొంది. సాక్షుల వాంగ్మూలాలు, డాక్యుమెంటరీ సాక్ష్యాలు, బ్యాంకు లావాదేవీల రికార్డులు, సీడీఆర్‌లు, ప్రయాణాలు, ఫోరెన్సిక్ నివేదికలన్నీ విశ్లేషించి ఈ కుంభకోణం గుట్టు రట్టుచేసింది. ప్రధానాంశాలివి.

**నాటి ప్రభుత్వ పెద్దలకు, సన్నిహితులకు అందజేత**

మద్యం ముడుపుల సొత్తు గత ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలున్న జగన్ ఓఎస్డీ పి.కృష్ణమోహన్‌రెడ్డి, అప్పటి సీఎంఓ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి, వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి, నాటి వైకాపా నేత విజయసాయిరెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ సహా అనేకమందికి అందేది. రాజ్ కెసిరెడ్డి, ఆయన అనుచరగణంతో వీరు నిరంతరం సంప్రదింపుల్లో ఉన్నట్లు టెలికం రికార్డుల విశ్లేషణలో వెల్లడైంది.

మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డి తదితరులు రాజ్ కెసిరెడ్డి ముఠాలోని సభ్యులతో నిరంతరం సంప్రదింపుల్లో ఉండేవారు. అనేక సందర్భాల్లో వారితో కలిసి ఒకేచోట ఉండేవారు. ఆ సందర్భాల్లోనే ముడుపులు తీసుకున్నారు.

**ఎన్నికల్లో అడ్డదారుల్లో గెలిచేందుకు రూ.200-300 కోట్ల పంపిణీ**

ముడుపుల ద్వారా కొల్లగొట్టిన సొత్తులో రూ.200-300 కోట్లను గత సార్వత్రిక ఎన్నికల్లో ఖర్చుల కోసం వైకాపా అభ్యర్థులకు పంపిణీ చేశారు. ఆ పార్టీ నేత, జగన్‌కు అత్యంత సన్నిహితుడైన చెవిరెడ్డి భాస్కరరెడ్డి ద్వారా ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లోని అభ్యర్థులకు ఈ డబ్బు చేరవేశారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి తన పీఏలు, తనవద్ద పనిచేసే గన్‌మెన్‌ను ముడుపుల డబ్బు తెచ్చేందుకు హైదరాబాద్, తాడేపల్లి ప్యాలెస్ సమీపంలోని డెన్‌లకు పంపేవారు. ఈ సొత్తు రవాణా కోసం తుడా వాహనాలు వినియోగించారు. ఒక్కో విడతలో రూ.8-9 కోట్ల చొప్పున తెచ్చేవారు. ఈ డబ్బును చెవిరెడ్డి చెప్పినవారికి ఇచ్చేవారు. కావలి వైకాపా అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పీఏకూ ఈ సొమ్ము అందజేశారు. గతేడాది సార్వత్రిక ఎన్నికల సమయంలో గరికపాడు చెక్‌పోస్టు వద్ద పట్టుబడ్డ రూ.8.36 కోట్లు.. మద్యం ముడుపుల సొత్తే.

**ముడుపుల సొత్తుతో కంపెనీల ఏర్పాటు**

మద్యం ముడుపుల్లో కమీషన్ల ద్వారానే కాకుండా.. సొంతంగా కొన్ని మద్యం సరఫరా కంపెనీలను ఏర్పాటుచేసుకుని రాజ్ కెసిరెడ్డి (ఏ-1) దోచుకున్నారు. ఈ సొత్తుతో తూకేకుల

## మొదటిపేజీ తరువాయి

ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డి (ఏ-9)తో కలిసి అనేక స్టార్టప్ కంపెనీలు ఏర్పాటుచేశారు. అప్పటికే ఉన్న కొన్ని కంపెనీలను కొనేశారు. ప్రధానంగా ఈవీలు, ఫార్మా, లాజిస్టిక్స్, ఇతర వర్ధమాన రంగాల్లో కంపెనీలు పెట్టారు. వాటికి పరిశోధన వ్యయం, నిర్వహణ ఖర్చులు, ఉద్యోగుల వేతనాలు, ఇతర ఖర్చులన్నింటికీ మద్యం ముడుపుల సొత్తే వాడారు. రాజ్ కెసిరెడ్డి ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పేరిట సినీ నిర్మాణ కంపెనీ ఏర్పాటుచేసి, స్పై అనే సినిమా తీశారు. దీనిద్వారా నల్లధనాన్ని వైట్‌లోకి మార్చుకున్నారు. ఆ డబ్బుతో హైదరాబాద్ శివార్లలో భారీగా భూములు కొన్నారు. రాజ్ కెసిరెడ్డి, ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డిలు మద్యం ముడుపుల సొత్తుతో అత్యంత ఖరీదైన కార్లు కొనుగోలు చేశారు.

**డొల్ల కంపెనీలు.. నకిలీ వే బిల్లులతో దోపిడీ**

అదాన్ డిస్టిలరీస్, లీలా డిస్టిలరీస్, ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్, ఎస్‌ఎన్‌జే షుగర్స్, పీవీ స్పిరిట్స్, యూవీ డిస్టిలరీస్, అంబర్ స్పిరిట్స్, వర్చసో బెవరేజెస్, వాహిని డిస్టిలరీస్, శర్వాణి ఆల్కో బ్రూ, తిలక్‌నగర్ ఇండస్ట్రీస్, బీఆర్‌కే స్పిరిట్స్, జీఎస్‌బీ అండ్ కో ఎల్‌ఎల్‌పీ, ట్రాపికల్ ఇన్‌బెవ్, బృందావన్ మార్కెటింగ్, బీ9 బెవరేజెస్ తదితర సంస్థల ద్వారా ముడుపులు కొల్లగొట్టారు.

మద్యం సరఫరా ఆర్డర్లు, బ్రాండ్ల రిజిస్ట్రేషన్లను మానిపులేట్ చేశారు. డొల్ల కంపెనీలు, డమ్మీ వెండర్లు, మద్యం వ్యాపారంతో సంబంధం లేని సర్వీసు ప్రొవైడర్ల ద్వారా ముడుపులు వసూలు చేసేవారు. ప్యాకేజింగ్, ముడి పదార్థాలు, ప్రచార ఖర్చులు, ఇతరత్రా అవసరాల కోసం డబ్బులు వెచ్చించామంటూ నకిలీ ఇన్వాయిస్‌లు, తప్పుడు ఈ-వే బిల్లులు, నకిలీ వాహనాల నంబర్లు సృష్టించి దోపిడీకి తెరలేపారు.

**రాజకీయాలు నేరమయం**

'మద్యం కుంభకోణం నిందితులంతా కలిసి రాజకీయ వ్యవస్థను నేరమయం చేశారు. మద్యం ముడుపుల సొమ్ములో కొంత మొత్తాన్ని 2024 ఎన్నికల్లో ఖర్చుచేసి ఫలితాల్ని ప్రభావితం చేసేందుకు యత్నించారు. ఎన్నికల్లో లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ లేకుండా చేసి.. ప్రజావిశ్వాసానికి విఘాతం కలిగించారు' అని ప్రాథమిక అభియోగపత్రంలో సిట్ వెల్లడించింది. ఈ కుంభకోణంలో కొల్లగొట్టిన రూ.3,500 కోట్ల ముడుపుల సొత్తుతో ఏమేం చేశారో అభియోగపత్రంలో వివరించింది.

**ఇంకా లోతైన దర్యాప్తు**

ఈ ముడుపుల సొమ్ము అంతిమ లబ్ధిదారుకు ఇంకా ఏయే మార్గాల్లో ఎలా చేరిందో తేల్చేందుకు మరింత దర్యాప్తు చేయాల్సిన అవసరముంది. 2019-2024 మధ్య అధికారంలో ఉన్న ప్రభుత్వ పెద్దలు, కొందరు అధికారులు కలిసి ముడుపులు కొల్లగొట్టడానికి వీలుగా నూతన మద్యం విధానం తీసుకురావడంలో సహకరించారు. ఆ వివరాలు వెలికితీయాల్సి ఉంది.

## ఈ రంగంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే మన టార్గెట్

అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో భూమి లభ్యత కొరత తీవ్రంగా ఉన్నందున, ఏపీలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పరిశ్రమలు స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలు ఉన్నాయని, ఇది రాష్ట్రానికి సానుకూల అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటికీ ఓ పారిశ్రామికవేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు.

ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం

ఇక ఐటీ రంగం విషయానికి వస్తే, విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించడం ద్వారా ఒకేసారి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో ఐటీ, ఐటీఈఎస్ సంస్థలతో పాటు లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ ప్రాంతాల్లో కో-వర్కింగ్ స్పేస్‌లను కూడా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

విశాఖ, విజయవాడలతో పాటు రాష్ట్రంలోని మిగతా నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇతర పోర్టల్స్‌ను కూడా ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా యువతకు నైపుణ్యాలను పెంచాల్సి ఉందన్నారు. అలాగే, విద్యా రంగంలోనూ కొత్త పాఠ్యాంశాలను జోడించాలని సీఎం సూచించారు. తద్వారా రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభ్యం అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నాలెడ్జ్ ఎకానమీలో ఏపీ నంబర్ వన్‌గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు.

## మేడిన్ ఇండియా ఆయుధాల వైపు.. ప్రపంచం చూపు 'ఆపరేషన్ సిందూర్'పై మోదీ

శుభాంశు యాత్ర స్ఫూర్తిదాయకం..

"ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు దేశానికి చాలా గర్వకారణంగా నిలవబోతున్నాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో మన మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలందరికీ గర్వకారణం. అంతరిక్ష యాత్రలో ఇదో ప్రేరణ. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుంది" అని మోదీ ప్రశంసించారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, ఇది రైతులకు లాభదాయకమని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడ్డాయని తెలిపారు.

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ-అమరావతి డిక్లరేషన్‌ను విడుదల చేసిన సీఎం చంద్రబాబు

ఇక, ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, ఎండీలు, సీఓఓలు, ఇండస్ట్రీ నిపుణులు పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ సమ్మిట్‌లో రెండు రోజుల పాటు చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తాజా డిక్లరేషన్‌ను ప్రకటించింది.

## కాంగ్రెస్‌ది 'ఎమర్జెన్సీ'.. భాజపాది సూపర్ ఎమర్జెన్సీ మమతా బెనర్జీ

చూపిస్తామని భాజపా నేతలు అంటున్నారు. గత 11 ఏళ్లలో దేశానికి ఆ పార్టీ చేసిందేంటి?బెంగాల్ ప్రజలను, వారి భాషను భాజపా తక్కువ చేసి చూస్తోంది. ఇది ఆగకపోతే.. మా ప్రతిఘటన దిల్లీకి వినిపిస్తుంది. బెంగాల్ భాషపై భాజపా వివక్షకు నిరసనగా జులై 27 నుంచి భాషా ఉద్యమం చేపట్టబోతున్నాం. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో మరిన్ని సీట్లు గెలవాలి. ఆ తర్వాత దిల్లీ పీఠాన్ని కదిలించేందుకు బయల్దేరి వెళ్దాం.

గతంలో కాంగ్రెస్ తీసుకొచ్చిన ఎమర్జెన్సీ గురించి భాజపా తరచూ ప్రస్తావిస్తుంటుంది. కానీ, అంతకు మించి 'సూపర్ ఎమర్జెన్సీ'ని కమలం పార్టీ అమలు చేస్తోంది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్) పేరుతో ప్రస్తుతం బిహార్‌లో భాజపా వ్యతిరేక ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారు. ఇదే విధానాన్ని పశ్చిమబెంగాల్‌లోనూ చేపడతామంటే కుదరదు. కచ్చితంగా వ్యతిరేకిస్తాం. వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొడతాం. రాష్ట్రంలోకి వారిని అనుమతించే అవకాశమే లేదు" అని మమత తేల్చి చెప్పారు.

## రాయలసీమకు జగన్ చేసిందేమీ లేదు: మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)

రాయలసీమకు మాజీ సీఎం జగన్ చేసిందేమీ లేదని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని చెప్పారు. నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం దుద్యాలలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ఆయన వివరించారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

# వరుస దొంగతనాల కేసులను ఛేదించిన బాపట్ల సిసిఎస్ పోలీసులు

**దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముద్దాయి అరెస్ట్**
**రూ.10,37,000 విలువ గల చోరీ సొత్తు సీజ్**
**ముద్దాయి అరెస్ట్ వివరాలను వెల్లడించిన సిసిఎస్ డిఎస్పి పి జగదీష్ నాయక్**

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 21)

బాపట్ల, గుంటూరు జిల్లాలలో రాత్రిపూట వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని బాపట్ల సిసిఎస్ పోలీసులు సోమవారం అరెస్టు చేసినారు. ముద్దాయి అరెస్టుకు సంబంధించిన వివరాలను జిల్లా సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ సోమవారం సిసిఎస్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ముద్దాయి బెజ్జం జగదీష్‌ను సోమవారం అరెస్టు చేసినట్లు తెలిపారు. ముద్దాయి నుంచి రూ.6,50,000 విలువ గల బంగారు నగలు, రూ.1,20,000 విలువ గల 10 సెల్ ఫోన్‌లు, రూ.1,20,000 విలువ గల 3 లాప్ టాప్‌లు, రూ.30,000 విలువ గల ట్యాబ్, రూ.80,000 విలువ గల శామ్సంగ్, వియు కంపెనీ టివిలు 2, రూ.7,000 విలువగల ఎప్సాన్ కంపెనీ కలర్ ప్రింటర్ 1, రూ.30,000 విలువ గల హెచ్‌పి కంపెనీ కంప్యూటర్ 1, వెరసి రూ.10,37,000 రికవరీ చేసినట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలో జరుగుతున్న వరుస దొంగతనాల కేసులను సవాలుగా తీసుకున్న జిల్లా ఎస్పీ తుషార్ డూడి వాటిని ఛేదించేందుకు సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ ప్రేమయ్య, సీసీఎస్ పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. వీరు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న బాపట్ల మండలం మూలపాలెం గ్రామంకు చెందిన బెజ్జం. జగదీష్ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు పర్చూరు నుండి చిలకలూరిపేట వెళ్ళు రోడ్డులో వై జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. బెజ్జం జగదీష్ నర్సింగ్ పూర్తి చేసి ఇంటి వద్ద వ్యవసాయ పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుండేవాడు. వ్యసనాలకు అలవాటు పడి వ్యవసాయ పనులు ద్వారా వచ్చిన ఆదాయము తన జల్సాలకు సరిపోకపోవడంతో సులువుగా డబ్బులు సంపాదించేందుకు సెల్ ఫోన్ లను దొంగిలించడం ప్రారంభించాడు. సెల్ ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను దొంగిలించి వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవాడు. తాళం వేసిన, నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశాలలోని ఇళ్లను రెక్కీ చేసి రాత్రి వేళలో దొంగతనాలకు పాల్పడుతాడు. బాపట్ల జిల్లాలోని పర్చూరు, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో, గుంటూరు జిల్లాలోని కాకుమాను, వట్టిచెరుకూరు పోలీసు స్టేషన్ పరిధిలలో దొంగతనాలకు పాల్పడినాడు. మొత్తం 6 కేసులలో రూ.10,37,000 విలువ గల బంగారు ఆభరణాలు, టివిలు, సెల్ ఫోన్ లు, ట్యాబ్ లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను ముద్దాయి నుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. దొంగతనాల కేసుల ఛేదనలో ఉత్తమ ప్రతిభ చూపిన పి ప్రేమయ్య, ఇన్స్పెక్టర్, సీసీఎస్, బాపట్ల, స్వర్ణ రవిప్రకాష్, ఎస్ఐ, సీసీఎస్, బాపట్ల, బి రాంబాబు, ఎస్ఐ, సీసీఎస్, బాపట, ఎస్ కోటేశ్వరరెడ్డి, కానిస్టేబుల్, సీసీఎస్, బాపట్ల, డి వై దాసు, కానిస్టేబుల్, సీసీఎస్, బాపట్ల, కె చిరంజీవి, కానిస్టేబుల్, సీసీఎస్, బాపట్ల, ఆర్ వెంకట కృష్ణ, కానిస్టేబుల్, సీసీఎస్, బాపట్ల, సిసిఎస్ డిఎస్పీ, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.







## ఆర్టీసి బస్సు, పాల వ్యాన్ ఢీ తృటిలో తప్పిన పెను ప్రమాదం



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 21)

మండలంలోని చోడవరం గ్రామ దగ్గరలోని మలుపు వద్ద ఏపి 27 టిజడ్ 1729 నెంబర్ గల బస్సు కొండేపి నుంచి ఒంగోలు వెళుతుంది. చోడవరం మలుపు దగ్గర ఆర్టీసీ బస్సును పాల వ్యాను ఢీకొట్టడంతో అప్రమత్తమైన బస్సు డ్రైవర్ బస్సును నిలిపివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. ఈ ప్రమాదంలో బస్సు ముందు అద్దం పూర్తిగా పగిలిపోయింది. బస్సులో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ కి మాత్రం స్వల్ప గాయాలు అయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేశారు.

వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 22.07.25
మంగళవారం

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## నేలకొరిగిన దశాబ్దాల నాటి వేప చెట్టు

**వర్షం కారణంగా వ్యాపారాలు లేకపోవడంతో తప్పిన ప్రమాదం**

**దగ్గరుండి చెట్టును తొలగించిన నగర పంచాయతి కమిషనర్**

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 21)

పొదిలి పట్టణంలో ఒంగోలు - కర్నూల్ రోడ్డులో పెద్ద మసీద్ వద్ద దాదాపు 70 సంవత్సరాలుగా వేప చెట్టు ప్రజలకు, వ్యాపారులకు నీడగా నిలుస్తుంది. అను నిత్యం ఆ వేప చెట్టు వద్ద పలువురు వ్యాపారులు బండ్లను పెట్టుకుని వ్యాపారాలు సాగిస్తుంటారు. అయితే సోమవారం (తరువాయి 4లో...)

# నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్ అండ్ కో



**తప్పు చేసిన వారి విషయంలో చట్టం తన పని తాను చేస్తుంది**

**లిక్కర్ స్కాం దోషులెంతటి వారైనా చర్యలు తప్పవు**

**వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదు**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 21)

నాసిరకం మద్యం అమ్మకాల ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్ అండ్ కో విషయంలో చట్టం తన పని తాను చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో సోమవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. పట్టణంలోని 36వ డివిజన్ లో ఇంటింటికీ వెళ్లిన మంత్రి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులకు వివరించారు. స్థానిక వెంకటేశ్వర కాలనీలో రూ.4.80 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ ను మంత్రి ప్రారంభించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ.3.80 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు, రూ.10.50 కోట్లతో చేపట్టబోయే ఆర్డీఎస్ఎస్ పనులకు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యంతో ప్రజలను మోసం చేసి, వారి ప్రాణాలు గాల్లో కలిసేలా చేశారని విమర్శించారు. డిజిటల్ చెల్లింపులు లేకుండా పెద్ద మొత్తంలో ప్రజా ధనాన్నిలూటీ చేశారని మండి పడ్డారు. లిక్కర్ స్కాం దోషులు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నష్టం కలిగించిన బాధ్యులందరికీ తప్పకుండా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. లిక్కర్ స్కాం కేసులో సూత్రధారులు, పాత్రధారులు ఎవరూ కూడా తప్పించుకోలేరని మంత్రి గొట్టిపాటి వివరించారు. వ్యాపార, పారిశ్రామిక సంస్థల అవసరాల కోసమే స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లను బిగించేది లేదని తేల్చి చెప్పారు. స్మార్ట్ మీటర్ బిగింపుతో అధిక బిల్లులు వస్తున్నాయనే ప్రచారాన్ని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కొట్టిపారేశారు. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల వినియోగంలో చిన్న చిన్న ఇబ్బందులు ఎదురైతే.. ప్రభుత్వం బాధ్యత తీసుకుని పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. అస్తవ్యస్తమైన విద్యుత్ శాఖను కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గాడిలో పెడుతున్నామన్నారు. లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు రూ.6 వేల కోట్లతో పనులు చేపట్టినట్లు వివరించారు. వైసీపీ నేతలు విద్యా వ్యవస్థలోనూ రాజకీయాలకు పాల్పడి భ్రష్టు పట్టించారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. విద్యార్థులకు ఇచ్చే బ్యాగులు, పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి బొమ్మలు వేస్తూ నాణ్యతలేని వస్తువులను పంపిణీ చేశారని మండిపడ్డారు. మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నారని తెలిపారు. అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒకే రోజు తల్లికి వందనం పథకంలో భాగంగా రూ.10,000 కోట్లను తల్లుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. నాణ్యమైన యూనిఫామ్ లు, పుస్తకాలు, బ్యాగులు విద్యార్థులందరికీ సరఫరా చేసినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. రాజకీయలకు, నాయకులకు సంబంధం లేకుండా విద్యార్థులకు విద్యను మాత్రమే అందించే లక్ష్యంతో వారికి సామాగ్రి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)



## డ్రోన్ టెక్నాలజీతో శాంతి భద్రతల పరిరక్షణ

**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

**డిజెఐ ఏఐఆర్3ఎస్ డ్రోన్‌ను బహుకరించిన మాకినేని వెంకట రమణయ్య, దంటు నరసింహారావు**

**పొదిలి సిఐ, ఎస్ఐ చేతుల మీదుగా ఎస్పీకి అందజేత**

**దాతలను సత్కరించి అభినందించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్**




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 21)

డ్రోన్ టెక్నాలజీతో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో ముందడుగు వేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తు నిర్వహణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా తదితర అవసరాల కోసం పొదిలి మండలం, కాటూరివారిపాలెం గ్రామానికి చెందిన మాకినేని వెంకట రమణయ్య, దంటు నరసింహారావులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీకి అత్యాధునిక సాంకేతికత కూడిన డిజెఐ ఏఐఆర్3ఎస్ డ్రోన్ కెమెరాను పొదిలి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమన చేతుల మీదుగా అందజేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్‌ను పొదిలి పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి వేమనకి జిల్లా ఎస్పీ అందజేశారు. (తరువాయి 4లో...)

## జాతీయస్థాయి ఆర్మీ అటాచ్మెంట్ క్యాంపుకు శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ విద్యార్థుల ఎంపిక



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 21)

కందుకూరు శ్రీ వివేక డిగ్రీ కళాశాల 34 (ఏ) బెటాలియన్ 187(బి) కాయ్ ఎన్‌డిఏ విభాగానికి చెందిన ముగ్గురు ఎన్‌సిసి క్యాడేట్స్ జి థామస్, కె అఖిల్, కె వేణుగోపాల్‌లు జాతీయస్థాయిలో ఈ నెల 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు సికింద్రాబాద్ లో నిర్వహించే ఆర్మీ క్యాంపునకు ఎంపికయ్యారు. ఈ శిబిరం భారత సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుండగా దేశవ్యాప్తంగా ఎంపికైన ఎన్‌సిసి క్యాడేట్స్ ఇందులో భాగస్వామ్యం అవుతారు. ఈ శిక్షణ శిబిరంలో ఫిజికల్ ఫిట్నెస్,డ్రిల్ తదితర అంశాలపై క్యాడేట్ కు శిక్షణ ఇస్తారు. ఇది వారు డిఫెన్స్‌లో చేరే దిశగా కీలక అనుభవంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, వేణు గోపాలరెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)

ప్రజలకు నాణ్యమైన విద్యుత్, రైతులకు 9 గంటల విద్యుత్ అందించడంతో పాటు విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఒంగోలు నగర పరిధిలోని వెంకటేశ్వరకాలనీ నందు



4.50 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమం, ఒంగోలు నగరంలోని మంగమూరు రోడ్డు జంక్షన్ నందు 11 కోట్లతో నిర్మించునున్న వివిధ విద్యుత్ పనులకు భూమిపూజ, ఒంగోలు నగరంలోని భాగ్యనగర్ నందు 4.50 కోట్లతో నూతనంగా నిర్మించునున్న సబ్ స్టేషన్ కు సోమవారం ఉదయం రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు, ఎస్ఎన్ పాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, బిన్ విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాలతో కలిసి ప్రారంభోత్సం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ సబ్ స్టేషన్లు నిర్మాణం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం, చుట్టుపక్కల ప్రాంతాల్లలో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాతో ఒంగోలు నగర పరిధిలో ఇకపై అర్ధాంతరంగా పవర్ ట్రిప్ కావడం, లోవోల్టేజ్ కారణంగా ప్రజలు నష్టపోయే పరిస్థితులు తలెత్తవన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు పింఛన్ పెంపు, తల్లికి వందనం, దీపం పథకం (తరువాయి 4లో...)

# పొట్లూరి తిరపతయ్యకు ఘన నివాళి





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 21)**

మండలంలోని కరేడు పంచాయతీ పరిధిలో గల ఇందిరా నగర్ కాలనీ ( ధర్మారెడ్డి సంఘం) ఎస్టి కాలనీలో యానాదుల చైతన్య వేదిక కమిటీలో సభ్యుడైన మీడియా ప్రతినిధి పొట్లూరి సురేష్ వారి తండ్రి పొట్లూరి తిరుపతయ్య సోమవారం ఉదయం 7 గంటల సమయంలో స్వర్గస్తులైనారు. తిరుపతయ్యకు ఘన నివాళులర్పించి కుమారుడు పొట్లూరి సురేష్‌కి యానాదుల చైతన్య వేదిక కమిటీ మనో ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కత్తి సురేష్, పోతులూరి రవి, పొట్లూరి రామయ్య, పొట్లూరు శీను, కత్తి వెంకయ్య, కత్తి రాఘవులు, మేకల ఆనందరావు, తిరువీధుల కోటేశ్వరరావు, సంఘస్తులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ఇఎస్ఐ హాస్పిటల్స్ పనితీరు పై మాగుంట ప్రశ్న



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇఎస్ఐ వైద్యశాలలు, పనిచేయుచున్న ఉద్యోగులు, నిర్మాణంలోని వైద్యశాలలు, నిధులు, సిబ్బంది, రోగులు మరియు స్థాయి పెంపుతో నవీకరణ గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభ కరండ్లాజే సమాధానమిస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో కాకినాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, తిరుపతి మరియు విజయవాడ పట్టణాలలో ఇఎస్ఐ వైద్యశాలలు పనిచేయుచున్నాయని, గుంటూరు, కర్నూలు, శ్రీకాకుళం, శ్రీ సిటీ, నెల్లూరు పట్టణాలలో వైద్యశాలకు స్థలాల కేటాయింపు దశలో వున్నాయని, నిర్మాణ పనులు అప్పగించబడినవని, విజయనగరం, విశాఖపట్నం, అత్యుతాపురం పట్టణాలలో నిర్మాణాలు వివిధ దశలలో వున్నాయని తెలిపారు. ఈ వైద్యశాలలో లబ్దిదారులకు సరిపడా అన్ని సదుపాయాలు, వైద్య సేవలు అందించుటకు నిధులు రాష్ట్రాలకు విడుదల చేయబడుచున్నవని, గత ఐదు సంవత్సరాలలో కేంద్ర, రాష్ట్రాల వాటా కింద్ర రూ.973 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి, రాజమహేంద్రవరం, విజయవాడ పట్టణాలలోని వైద్యశాలలకు సంబంధించి 800 పోస్టులు మంజూరు కాగా, 273 భర్తీ అయ్యాయని, 527 ఖాళీగా వున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ఇఎస్ఐ వైద్యశాలలలోని అన్ని పరికరాల పనితీరు పై ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖ నియమించిన నిపుణుల కమిటీ అందించిన సిఫార్సుల పై పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించినదని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో

# చెలగాటమాడిన జగన్ అండ్ కో







# విద్యుత్ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

అమలు వంటి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ సబ్ స్టేషన్ పూర్తయితే సమీపంలో ఉన్న ప్రాంతాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని చెప్పారు. నగరపరిధిలోని గ్రామాలకు నిరవధిక విద్యుత్ సరఫరా లభిస్తుందని, ఇది ప్రజలకు మరియు రైతులకు ఎంతగానో ఉపయోగమని పేర్కొన్నారు. అలాగే కేవలం రైతులకు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన మౌలిక సదుపాయంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.







# నేలకొరిగిన దశాబ్ధాల నాటి వేప చెట్టు





వర్షం కారణంగా వ్యాపారులు తమ బండ్లను అక్కడ రోజు మాదిరిగానే ఉంచి షాపులు తెరవలేదు. ఉదయం 10 గంటల సమయంలో దశాబ్ధాల చరిత్ర కల్గిన ఆ వేప చెట్టు వర్షం థాటికి నేల కృంగి ఒక్క సారిగా చెట్టు విరిగిపడిపోయింది. దీంతో వ్యాపారులు అక్కడ ఉంచిన బండ్లు ముక్కలయ్యాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. విషయం తెలుసుకున్న నగర పంచాయతీ కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతీరావు తమ సిబ్బందితో కలిసి అక్కడకు చేరుకుని చెట్టును తొలగించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుని చెట్టు కొమ్మలను నరికి చెట్టును తొలగించారు.




# డ్రోన్ టెక్నాలజీతో శాంతి భద్రతల పరిరక్షణ

# ఘనంగా చెన్నయ్య తృతీయ వర్ధంతి

## మహిళా కార్మికులకు చీరలు పంపిణ



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 21)**

ఆర్ఎంపి డాక్టర్ స్వర్గీయ కోమటిగుంట్ల చెన్నయ్య తృతీయ వర్ధంతిని స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశాలలో పనిచేసే మహిళ కార్మికులకు మదర్ సేవాసమితి ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ప్రభుత్వ వైద్యాధికారి వెంకట సుబ్బయ్య, కనిగిరి మున్సిపల్ కమిషనర్ పిల్లి కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలకు విచ్చేసిన డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు గర్భిణీలకు, బాలింతలకు, సాధారణ వ్యాధిగ్రస్తులకు వారి సహాయకులకు మదర్ సేవ సమితి ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ చెన్నయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా వ్యాధిగ్రస్తులకు, వారి సహాయకులకు భోజన వసతి కల్పించడం, అలాగే ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో పనిచేసే మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేయడం చాలా ఆనందాన్ని కల్గించిందన్నారు. మదర్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులైన ఆర్ఎంపి డాక్టర్ స్వర్గీయ కోమటిగుంట్ల చెన్నయ్య ఆర్ఎంపీగా నిరుపేద వ్యాధిగ్రస్తులకు వైద్యపరంగా సేవలందిస్తూ ఆ సందర్భంలోనే మదర్ సేవా సమితి ఏర్పాటు చేసి సమితి సభ్యులతో కలిసి నిరుపేద ప్రజలకు కోసం ఉచిత భోజనం, దుప్పట్లు పంపిణీ, చీరలు పంపిణీ, మెడికల్ క్యాంపులు నిర్వహించి వారి వ్యాధికి తగ్గట్టు మందులు ఉచితంగా ఏర్పాటు చేసేవారన్నారు. కరోనా సమయంలో చెన్నయ్యతో పాటు మదర్ సేవా సమితి సభ్యుల సేవలు మరువలేనివన్నారు. కానీ ఆర్ఎంపీగా విధి నిర్వహణలో ఉండి అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో సేవా సమితి సభ్యులు మరెన్నో సేవా కార్యక్రమాలు జరుపుతారని, చెన్నయ్య ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలని కోరారు. కార్యక్రమానికి ముందుగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి మున్సిపల్ కమిషనర్ పిల్లి కృష్ణమోహన్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి వెంకటసుబ్బయ్య, సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు, సయ్యద్ యాసిన్, మదర్ సేవాసమితి సభ్యులతో కలిసి కోమటికుంట్ల చెన్నయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి డాక్టర్ పచ్చవ వెంకట చంద్రశేఖర్, టెలికాం అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ పీర్ల మస్తాన్‌వలి, గుడ్ హెల్ప్ రమేష్, స్నేహ హస్తం సుధీర్ బాబు, న్యాయవాది షాహిద్, ఎల్ఐసి నారాయణ, (తమ్మినేని శ్రీనివాసులురెడ్డి బొట్టు శీను), టీచర్ వేంపాటి నారాయణ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శీను, ఆర్యవైశ్య నాయకులు వాగిచర్ల వెంకటేశ్వర్లు, నాదెళ్ల నరసింహారావు, మాజీ వార్డు మెంబర్ చింతలపూడి వెంకటేశ్వర్లు ,రిటైర్డ్ ఆర్మీ కోమటిగుంట్ల బాబురావు, బడే, సిపిఐ నాయకులు జిపి రామారావు, పందింటి మోహన్, గులాబ్ హుస్సేన్, పవన్, కోమటిగుంట్ల చెన్నయ్య కుమారుడు బ్రహ్మేంద్ర, దుర్గా, చెరుకూరి కాశయ్య, మదర్ సేవాసమితి అధ్యక్షులు ఎస్ ఎన్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ జీఓను వ్యతిరేకిస్తున్నాం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)

రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచుతూ జారీ చేసిన జీఓను తాము వ్యతిరేకిస్తున్నామని సిఐటియు జిల్లా నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 124 జారీ చేసింది. ఈ జీవోలో రూ.15,000 వేతన ఉన్నవారికి రూ.18,500. రూ.18,500 వేతనం ఉన్నవారికి రూ.21,000, రూ.21,000 ఉన్నవారికి రూ.24,500 వేతన జీవో ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ వేతనానికి ఇంజనీరింగ్ కార్మికులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సిఐటియు మాత్రం జీవో నెంబర్ 36 ప్రకారం రూ.15,000 వేతనం ఉన్నవారికి రూ.21,000 వేతనం ఇవ్వాలని, రూ.21,000 వేతనం ఉన్నవారికి రూ.24 వేల వేతనం ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా గత ఎనిమిది రోజుల నుండి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించి ఆప్కాస్‌లో ఎంప్లాయ్ అని కోడ్ లింకును తీసేయాలని, షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 17 రోజులు సమ్మె కాలపు వేతనాలు జీవోలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలు పెంచాలని, ఆరోగ్యం బాగా లేకపోయినా, చనిపోయిన వాళ్ళ కుటుంబ సభ్యులను ఉద్యోగాలకు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గత ఆరు రోజుల నుండి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు కూడా సమ్మె చేస్తున్నారన్నారు. పారిశుధ్య కార్మికులకు సంబంధించి ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు ప్రకాశం జిల్లాలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సమ్మె కొనసాగుతుందని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, అధ్యక్ష, కార్యదర్శులు కే సుబ్బరాయుడు, కే శ్రీనివాసరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒంగోలులో మున్సిపల్ పరిస్థితి కార్మికుల సమ్మె. తొమ్మిదో రోజుకు చేరింది. కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నగర కార్యదర్శి మహేష్, యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నేపాటి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎనిమిది రోజుల నుంచి సమ్మె చేస్తా ఉంటే పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తూ రాష్ట్రంలో మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలు కంపు కొడుతూ ఉంటే ఇంజనీరింగ్ లో కార్మికులకు మాత్రం, కొసరు వేతనం పెంచి, పారిశుద్ధ్య కార్మికులకు మాత్రం ఎలాంటి జీవోలు గాని, హామీలు గాని ఇవ్వకుండా కార్మికులను మోసం చేస్తుందన్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ, తమ ఆరోగ్యం లెక్కచేయకుండా సేవ చేస్తున్న మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా, 17 రోజుల సమ్మె కాలపు వేతనాలు జీవోలు ఇవ్వకుండా మోసం చేస్తుందన్నారు. సుప్రీంకోర్టు శాశ్వత స్వభావం కలిగిన పనిలో పర్మినెంటు ఉద్యోగులు మాత్రమే ఉండాలని, కాంట్రాక్టు వ్యవస్థ ఉండకూడదని దేశ ధర్మాసనం చెప్పినప్పటికీ కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం తక్కువ వేతనాలతో ఎలాంటి సౌకర్యాలు ఇవ్వకుండా నిద్రపోతున్నట్టు నటిస్తున్నాయని, నిద్ర లేచి కార్మికులు బాధను చూడాలని కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే ఇప్పటికే ఒంగోలు నగరం కంపుకొడతా ఉందని, మా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు జి నరసింహ, తేళ్ల విజయమ్మ, ఆర్ శ్రీనివాసరావు, డీ మరీ బాబు, కే వెంకటేశ్వర్లు, బుట్టి బాబు, రమణమ్మ, కే మోహన్‌రావు, భారతి, బి సుబ్బారావు, కే ఆనంద్, అనిత, రాములు, కొర్నేపాటి మోహన్‌రావు, కే జాలయ్య, ప్రతాప్, సుధాకర్‌రావు, శ్రీదేవి, కాకర్లమూడి మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## మణికేశ్వరం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 21)

మండలంలోని మణికేశ్వరం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా నేతృత్వంలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాలనీ వాసులు పలువురు ఇంటి నివేశ స్థలాల కేటాయింపు సమస్యను నేతల దృష్టికి తీసుకురాగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ త్వరలో భూసేకరణ పనులు పూర్తి చేసి నివేశ స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నారని స్థానిక తెదేపా నేతలు వారికి వివరించారు.

ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా ఎంత మంది పిల్లులు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఒకే రోజు రూ.10,000 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అమలులోకి రానుందని, గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మ ఒడి ద్వారా ఇద్దరు పిల్లలకు నగదు సహాయం చేస్తానని మాటిచ్చిన జగన్మోహన్ రెడ్డి., ఒక్కరికే అమ్మ ఒడి వేసి రాష్ట్రంలోని పిల్లల తల్లులందరినీ మోసం చేశారని విమర్శించారు. విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవతో విద్యార్థులను హైస్కూల్ విద్య వైపు ప్రోత్సహించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్లను తగ్గించే ఉద్దేశంతో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్ననారని అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బడావలి, మీరావాలి, ఈసు, మౌలాలి, ఆదినారాయణ, మాధ్యూస్, సుధాకర్ రెడ్డి, రవి, మహేష్, రవీంద్ర, ప్రసాద్, అనీల్, తిమోతి, కాలేషా, శ్రీను, ఫకీర్, శివ, వెంకట్రావు, జాన్, యమాను, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదు

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి










(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 21)

సమస్యల పరిష్కారం కొరకు వచ్చే బాధితులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. మా సమస్యలు పరిష్కరించండి అంటూ జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన అర్జీదారులు కలెక్టర్ ను వేడుకున్నారు. 191 అర్జీలు నమోదు అయ్యాయి. తన పరిధిలోని వాటికి కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని ఆయా శాఖల అధికారులకు పురమాయిస్తూ ఆదేశాలు ఇచ్చారు. మిగిలిన వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వ్యవస్థ పరిధిలోకి దస్త్రాలన్నింటిని తీసుకురావాలని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం ఉన్న దస్త్రాలు, గతంలో ఉన్న దస్త్రాలన్నింటినీ ఏఐలో ఉంచాలన్నారు. వారంలో ఒక లక్ష ఫైల్స్ అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పి4 అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. పరిశీలనకు వెళ్లే సమయంలో గ్రామ కమిటీలకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలన్నారు. అర్హులైన బంగారు కుటుంబాలు, మార్గదర్శిలు సరైన వారేనా, నీడ్ బేస్డ్ సర్వే సక్రమంగా జరుగుతుందా లేదా అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే వారిని తొలగించాలని ఆదేశించారు. పి4 విధానంలో సవరణ ప్రక్రియకు అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సూర్య ఘర్, స్వచ్ఛతాహి కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలన్నారు. రెండు రోజుల ముందుగానే ప్రజాప్రతినిధులకు ఆహ్వానం పంపాలన్నారు. ప్రోటోకాల్ అమలు తీరులో సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది బదిలీల నేపథ్యంలో ఎన్టిఆర్ పింఛన్ భరోసా పింఛన్ పథకం నగదు పంపిణీకి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, డిఆర్డిఏ పి డి శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్ల దుకాణదారుల పై ఉక్కు పాదం

### సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించిన వారి పై చర్యలు తప్పవు

### మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి

### పట్టణ ప్రజలు సహకరించకపోతే వారికి కూడా జరిమానాలు తప్పవు



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 21)

బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశాల మేరకు బాపట్ల పురపాలక సంఘ పరిధిలో సింగిల్ ప్లాస్టిక్ పై నిషేధం ఉందని, వ్యాపారస్తులు ఎవరు కూడాను నిల్వచేసి అమ్మకాలు చేయకూడదని సోషల్ మీడియా ద్వారా, ప్రసార మాధ్యమాల ద్వారా పత్రికా ముఖంగా తెలియజేస్తున్నప్పటికీ వ్యాపారస్తులు కొందరు గోడౌన్లలో ప్లాస్టిక్‌ని నిలువ చేసి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి కలెక్టర్ ఆదేశాలతో ప్లాస్టిక్ నిలువలు ఎక్కువ మోతాదులో నిల్వ చేసారనే పక్కా సమాచారంతో సోమవారం సాయంత్రం శానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ నజీర్, సి హెచ్ కరుణా వారి సిబ్బందితో కలిసి భావన్నారాయణ స్వామి దేవస్థానం సమీపంలోని బొడ్డుపల్లి వారి వీధి నందు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల నందు సుమారు 90 కిలోల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కమిషనర్ జి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు వ్యాపారస్తులకు అనేకమార్లు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పిస్తున్నామని అయినప్పటికీ వ్యాపారస్తులు విచ్చలవిడిగా ప్లాస్టిక్ అమ్మకాలు చేస్తున్నారని అన్నారు. ఇకపై ఇదే విధంగా అతిక్రమించి సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మకాలు చేసినచో కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రజలు కూడాను స్వచ్ఛందంగా ప్లాస్టిక్ నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించాలని లేకుంటే ప్రజల కూడా జరిమానాలు కట్టగా విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల నందు పురపాలక సంఘ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శక్తి యాప్ పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 21)

బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ సిఐ రాంబాబు, బాపట్ల శక్తి సబ్ డివిజన్ టీం వారు సోమవారం బాపట్లలోని ఎన్ఆర్ఐ కాలేజ్‌లో శక్తి యాప్ ను ఎలా ఉపయోగించాలి, విద్యార్థులతో సంభాషించి శక్తి యాప్ ద్వారా విద్యార్థులచే శక్తి టెస్ట్ కాల్స్ చూపించటం ద్వారా ప్రత్యక్షంగా విద్యార్థులకు శక్తి యాప్ గురించి అవగాహన శక్తీ వాట్స్ యాప్ కంప్లైంట్స్ ప్రాధాన్యత, యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ ఎస్ఐ చంద్రావతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శరత్‌చంద్ర ఆధ్వర్యంలో కెజిబివి పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 21)

పొదిలి యుపిహెచ్‌సి పరిధిలో డాక్టర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కెజిబివి పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం రెండు సార్లు జరుగుతుందన్నారు. ఇప్పుడు మొదటి విడత మొదలయిందన్నారు. అంగన్వాడి పిల్లల దగ్గర నుంచి ఇంటర్ విద్యార్థిని , విద్యార్థుల వరకు ఆరోగ్య పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకి అప్తమాలిక్ అసిస్టెంట్ ఏ నరసింహారావు పిల్లలకి కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎంఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రభుత్వం వారు ఇచ్చే చిక్కి, గుడ్లు, పండ్లు, ఆహారం తీసుకోవాలని తెలియచేశారు. అనంతరం పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేసి వారికి ఆరోగ్య విద్యా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఎంఎల్‌హెచ్‌పి సుప్రజ, ఎం ఏ శ్రీనివాసరెడ్డి, ఎఎన్ఎంలు కె విజయ, ఎన్ రాణి, లక్ష్మీ, ఆశాలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

### సైబర్ సెల్ సిఐ వి సూర్యనారాయణ









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)

సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ప్రకాశం జిల్లా పోలీసు సైబర్ సెల్ సీఐ సూర్యనారాయణ అన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ ఆధ్వర్యంలో ఒంగోలులోని ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాలలో సైబర్ నేరాల పట్ల అవగాహన పేరుతో సోమవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో న్యాయ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులకు ప్రకాశం జిల్లా పోలీసు శాఖకు చెందిన సైబర్ విభాగం సీఐ సూర్యనారయణ సైబర్ నేరాల గురించి, వాటిని సమర్ధంగా ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖకు చెందిన సైబర్ అంబాసిడర్ ఎండ్లూరి కరుణాకర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రభుత్వ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తారా స్థాయికి చేరింది

### జిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)

రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తారా స్థాయికి చేరిందని ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బోట్ల సుబ్బారావు ఆరోపించారు. ఒంగోలు వైసిపి జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వైకాపా ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమ అరెస్టును ఆయన ఖండించారు. సిట్ పేరుతో జగన్మోహన్‌రెడ్డికి బలంగా ఉన్న వ్యక్తులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తప్పిదాలను ఎత్తి చూపుతున్న వైసీపీ నేతలపై కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేయలేక వాటిని ప్రక్కదారి పట్టించేందుకు రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఆలోచన విధానాలను మార్చుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల్లో కూటమి ప్రభుత్వం పై వ్యతిరేకత వచ్చిందనీ సరైన సమయంలో ప్రజలు చంద్రబాబు ప్రభుత్వంకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సమావేశంలో నగర బీసీ సెల్ అధ్యక్షులు సుతారం శ్రీనివాసరావు, దాసరి కరుణాకర్, పిగిలి శ్రీనివాసరావు, కుట్టుబోయిన కోటి, సుధాకర్, సాధం విజయ లక్ష్మీ, జి రజనీ, జిలానీ, బాషా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ 2 హాస్టల్ ను తీసివేస్తే ఉపేక్షించేది లేదు

**కనిగిరిలోని ఎస్సీ2 హాస్టల్‌ను కనిగిరిలోనే కొనసాగించాలి**
**హాస్టల్ నందు శాశ్వత వార్డెన్‌ను నియమించాలి**
**అప్లికేషన్ తీసుకునేందుకు ఆన్లైన్ లాగిన్ ఓపెన్ చేయాలి**
**సంబంధిత హాస్టల్ పనివారిని కేటాయించాలి**
**మెరుగైన వసతులు కల్పించాలి**
**దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన**




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 21)

నియోజకవర్గ హెడ్ క్వార్టర్ అయిన కనిగిరి పట్టణంలో ఎస్సీ 2 హాస్టల్ ను తీసివేస్తే ఉపేక్షించేది లేదని దళిత ప్రజా సంఘాలు సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు కటికల వెంకటరత్నం, మాజీ బిటిఏ నాయకులు శివ కాశయ్య, చీమలదిన్నె వెంగయ్య, ప్రముఖ న్యాయవాది చింతగుంట్ల కిషోర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దళితులు 60 వేల కుటుంబాలు నివసిస్తున్నందున విద్యార్థులు చదువుకునేందుకు కనిగిరికి వస్తూ ఉంటారు. ఇక్కడ వారికి వసతి కల్పించేందుకు గత ప్రభుత్వాలు 1970 సంవత్సరంలో మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కనిగిరి పట్టణంలో రెండు హాస్టలను ఏర్పాటు చేయడం జరిగింది. మొదట ఎస్సీ -1, ఎస్సీ -2 గా ఉండేవని ఎస్సీ వన్ హాస్టల్లో ఒకటి నుండి ఐదో తరగతి వరకు రెండో హాస్టల్ ఎస్సీ-2 నందు ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు చదువుకుండేవారిని తెలిపారు. ఎస్సీ వన్ హాస్టల్లో గతంలో కనిగిరి నుండి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న కంచర్లవారిపల్లి హైస్కూల్‌కు తరలించారని ఇక ఒకే ఒక హాస్టల్ ఎస్సీ 2 కనిగిరిలో ఉందన్నారు. దీనిని పందువ నాగులవరం తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. హాస్టల్‌ని తరలించడం విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి గొర్రుముచ్చు రామారావు, మాల జేఏసీ నాయకులు శాంతరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, కటికల అగస్టిన్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దమ్ము వెంకటేష్ మాట్లాడుతూ హాస్టల్‌ను తరలించినట్లయితే దళిత విద్యార్థులు నష్టపోతారని, హాస్టల్‌ను ఇక్కడే కొనసాగించాలని కోరారు. అంతేకాక హాస్టల్ నందు లాగిన్ పూర్తిగా నిలిపివేశారని, దానిని పునరుద్ధరించాలని, వార్డన్‌ను కేటాయించాలని, పందువ నాగులవరంలో హాస్టల్‌ని పెట్టాలని అయితే ఇక్కడ ఉన్న హాస్టల్‌ను తొలగించడం సరికాదన్నారు. నూతన హాస్టల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందుకు దళిత, ప్రజా సంఘాలుగా తాము కూడా హర్షిస్తామని తెలిపారు. అనంతరం ఎస్సీ2 హాస్టల్‌లో ఉన్న సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు విజయరామరాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఖాజా, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు చెరుకూరి చిన్న కాశయ్య, పందిటి కొండ చిన్నయ్య, దమ్ము శ్రీను, దద్దాల రాములు, పలుకూరి భాస్కర్, తాతపూడి నాని, అంబేద్కర్ ధర్మ పోరాట సమితి అధ్యక్షులు స్వర్ణ యానాది, గంజి రవీంద్ర రెడ్డి, పెద్ద బాలయ్య, ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, జొన్నలగడ్డ ధర్మేంద్ర, వెంకటేశ్వర్లు, నేలపాటి చిట్టిబాబు, పోస్ట్ కొండయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీ సంఘాలు పాల్గొని నిరసన తెలియజేశారు.

# రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)

రసాయనిక ఎరువుల వాడకం తగ్గిస్తే రైతులకు సాగు ఖర్చులు తగ్గుతాయని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. బయో ఫెర్టిలైజర్స్, జీవ ఎరువుల వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను సోమవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ తో కలిసి ఆమె ప్రారంభించారు. బయో ఫెర్టిలైజర్స్, జీవ ఎరువుల వాడకం వల్ల కలిగే ప్రయోజనాల గురించి జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం వల్ల పర్యావరణానికి ఎంతో ముప్పు కలుగుతోందన్నారు. బయో ఫెర్టిలైజర్స్ వాడకం వల్ల నేల సారం మెరుగుపడుతుందున్నారు. రైతులకు సాగు ఖర్చు తగ్గుతుందన్నారు. ఈ విషయాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ స్టాల్ ఏర్పాటు చేశామన్నారు. రైతులకు అవసరమైన బయో ఫెర్టిలైజర్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా బయో ఫెర్టిలైజర్స్, జీవ ఎరువులు తయారు చేసే దోర్నాలకు చెందిన రైతు ఈదర శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, కషాయాలు, ఇతర ప్రకృతి ఆధారిత ఉత్పత్తుల వల్ల రైతులకు సాగు ఖర్చు గణనీయంగా తగ్గుతుందన్నారు. ఉత్పత్తి కూడా పెరుగుతుందన్నారు.






# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

### - జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ - జిల్లా పోలీస్ గ్రీవెన్స్‌కు 68 ఫిర్యాదులు




షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల సమస్యల యొక్క ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (మీకోసం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లాలో పలు ప్రాంతాల నుండి ప్రజలు నేరుగా వచ్చి తమ ఫిర్యాదుదారులను వ్రాతపూర్వకంగా విన్నవించుకున్నారు. పిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గారు మరియు పోలీస్ అధికారులు ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ గారు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దిష్ట కాలపరిమితిలోపల పరిశీలించి, ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఒంగోలుకు చెందిన బంగారు షాప్ యజమాని తన షాపులో పనిచేస్తున్న అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన గుమస్తా నమ్మకంగా నమ్మిస్తూ , తను మోసం చేయాలని ఉద్దేశంతో షాపులో ఉన్న బంగారం



అమ్ముకొని అవసరాల కోసం వాడుకున్నాడని, లెక్కలు సరిగ్గా చూపక మోసం చేశాడని ఫిర్యాదు చేశారు. దర్శి మండలంలోని ఒక సచివాలయం సిబ్బంది తాను సబ్సిడీ కింద వ్యవసాయ పనిముట్లు ఇప్పిస్తానంటూ అద్దంకి మండలానికి చెందిన ఒక రైతు వద్ద నుండి రూ.3,80,000 డబ్బులు తీసుకుని పనిముట్లు కాని, డబ్బులు ఇవ్వటం లేదని రైతు ఫిర్యాదు చేశాడు. తన కుటుంబ అవసరాల నిమిత్తం ఒంగోలుకు చెందిన ఒక మహిళ రూ.1,50,000 అప్పుగా తీసుకొని తిరిగి చెల్లించేటప్పుడు చెల్లని చెక్కు ఇచ్చి మోసం చేసిందని, అడుగుతుంటే బెదిరిస్తున్నట్లు ఒంగోలు, గోపాలనగర్ కు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేసింది. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# డివిజన్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)**
నగరంలోని 36, 46వ డివిజన్లలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. 36వ డివిజన్‌లోని అంజయ్య రోడ్డులో గల ఎన్‌టిఆర్ విగ్రహానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్యలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ సుపరిపాలన గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. కొంతమంది బేల్దారి పనులు చేసుకుంటూ ఉండటాన్ని గమనించిన మంత్రి రవికుమార్, ఎమ్మెల్యేలు జనార్ధన్, విజయ్ కుమార్ వారి వద్దకు వెళ్లి మాట్లాడారు. మీరు ఎక్కడ నుండి వచ్చారు, రోజుకు కూలీ ఎంత వస్తుంది, మీకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగారు. వారు తమకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని సంతోషంగా మంత్రి, ఎమ్మెల్యేలకు చెప్పారు. ప్రజాప్రతినిధులు తమ ఇళ్లకు వస్తున్నారని తెలుసుకున్న అనేక మంది మహిళలు వారికి హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొద్దపాటి వెంకట్, మండవ మురళీకృష్ణ, గోగినేని రామారావు, దాయినేని ధర్మ, కే. కుసుమకుమారి, నామినేని కిరణ్, టీడీపి నాయకులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.












# అందరికీ నచ్చేలా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్

## అన్ని సౌకర్యాలతో కొత్త కాలనీలు ఏర్పాటు
## సౌకర్యాలు, ఉద్యోగాలు అన్నీ మీరు కోరుకున్నట్టే
## భూములు కోల్పోతున్న రైతులకు
## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు భరోసా
## ఉప్పరపాలెం రామకృష్ణాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 21)**
ఇండోసోల్ కంపెనీకి సంబంధించి భూములు కోల్పోతున్న రైతులు, మిగిలిన గ్రామస్తులకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లభించేలా చూడడమే తన ముందున్న లక్ష్యమని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. భూములకు సంబంధించిన నష్టపరిహారం, కొత్తగా నిర్మించబోయే కాలనీలు, వాటిలో కల్పించబోయే సౌకర్యాలు, ఇలా అన్ని విషయాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. దీంతో ఉప్పరపాలెం, రామకృష్ణాపురం గ్రామస్తుల ముఖాల్లో ఆనందోత్సవాలు పొంగిపోయాయి. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని ఆ రెండు గ్రామాల్లో సోమవారం సాయంత్రం ఇంటూరి నాగేశ్వరావు పర్యటించి, గ్రామస్థులను ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వ పథకాల గురించి కరపత్రాల రూపంలో ప్రచారం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల లోని మహిళలు, యువకులు, ఇప్పటిదాకా సాగిన అబద్ధపు ప్రచారాలను పక్కనపెట్టి తమ నేతతో మనసు విప్పి మాట్లాడారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ భూముల విషయంలో ఏ ఒక్కరూ ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, ప్రభుత్వం తరఫు నుంచి అందరికీ న్యాయం జరిగేలా నష్టపరిహారం ఇచ్చేలా బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు కే కుసుమకుమారి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, పోలుబోయిన శ్రీనివాసులు, రాంబాబు, బ్రహ్మయ్య, కత్తి మహేష్, శారద, దేవిడ్, మండలాల్లోని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు మహిళలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..





# టీడీపీ నాయకుడు ఏరువ రామకృష్ణారెడ్డి కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 21)**
వెలిగండ్ల మండలంలోని కంకణంపాడు పంచాయతీ, అగ్రహారం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఏరువ రామ క్రిష్ణారెడ్డి గతేడాది గుండె పోటుతో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు ఆడపిల్లలు. వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, మండల టీడీపీ నాయకుడు చిలకల కృష్ణారెడ్డి సోమవారం రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ చైర్మన్ శ్యామల కాశీరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, చోడవరం మాజీ సర్పంచ్ జయపాల్‌రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు కామిరెడ్డి, పుల్లారెడ్డి, నరేంద్ర మహేష్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, బాల నాశరయ్య, మోహన్‌రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ పల్నాడు జిల్లా రెండవ మహాసభలు జయప్రదం చేయండి



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూలై 21)**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పల్నాడు జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ తెలిపారు. సోమవారం వినుకొండ పట్టణంలోని శివయ్య భవన్లో రెండవ మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ వల్లూరి గంగాధరరావు జిల్లా కార్యదర్శిగా రిలీవ్ అవుతూ కామ్రేడ్ జివి కృష్ణారావు గారు జిల్లా కార్యదర్శి అయిన సందర్భంగా వినుకొండలో జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించామని అనంతరం 2015లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించడం జరిగిందని పల్నాడు జిల్లా విభజన తర్వాత మొదటి మహాసభ 2022లో నరసరావుపేటలోను రెండవ మహాసభను వినుకొండలో జరుపుకోవాలని నిర్ణయించి మహాసభల కార్యక్రమాలను వేగవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభల ప్రారంభ రోజు ఆగస్టు 7వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు వినుకొండ పట్టణంలో వేలాది మంది రెడ్ షర్ట్ వాలంటీర్ల తో భారీ ప్రదర్శన అనంతరం శివయ్య స్తూపం వద్ద సాయంత్రం 4 గంటలకు గొప్ప బహిరంగ సభ జరుగుతుందని ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే. రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్,జి. ఈశ్వరయ్య జిల్లా నాయకులు తదితరులు హాజరై ప్రసంగిస్తారు కావున జిల్లా నలుమూలల నుండి సిపిఐ శ్రేణులు వేలాదిగా హాజరై ఆగస్టు 7వ తేదీన ప్రదర్శన, బహిరంగ సభలను, ఎనిమిదో తేదీన ప్రతినిధుల సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. వాల్ పోస్టర్ విడుదల సందర్భంగా పాల్గొన్న నాయకులు సిపిఐ మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, సిపిఐ పట్టణ నాయకులు పటాన్ లాల్ ఖాన్, సిపిఐ నాయకులు షేక్ కిషోర్, కొప్పురపు మల్లికార్జునరావు, పిన్నబోయిన వెంకటేశ్వర్లు,ఎ. పవన్ కుమార్, షేక్ మస్తాన్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కమ్యూనికేషన్ ఇన్స్‌పెక్టర్‌గా కె మనోహర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 21)**

కర్నూలు జిల్లా కమ్యూనికేషన్ విభాగం నుండి ఇన్స్‌పెక్టర్ కె మనోహర్ ప్రకాశం జిల్లా కమ్యూనికేషన్ విభాగానికి బదిలీ అయ్యారు. కమ్యూనికేషన్ విభాగంలో రిపోర్ట్ చేసిన అనంతరం సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రమణారెడ్డి, వెంకటేశ్వరరావుకు అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూలై 21)**

వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శులుగా నియమితులైన కేవీ రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావును పొదిలి మండల వైసీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఇటీవల వైసీపీ కేంద్ర కార్యాలయం ప్రకటించిన రాష్ట్ర కార్యదర్శి పదవులలో మార్కాపురంకు కేవీ రమణారెడ్డిని, గిద్దలూరుకు వై వెంకటేశ్వరరావును ప్రకాశం జిల్లాకు నియమించిన నేపథ్యంలో పొదిలి నగర పంచాయతీ వైసీపీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, నాయకులు జి శ్రీనివాసులు, గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, ముల్లా జాకీర్, మహేష్, నరసింహారావులు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# పేదలకు కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు అండగా ఉండాలి

## తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తిపు ఉంటుంది

## నూజెండ్ల పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు












**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జూలై 21)**

నియోజకవర్గంలో పేదలు, అవసరంలో ఉన్నవారికి కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు అండగా నిలవాలని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతిఒక్కరికీ గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు, నూతన పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు, వికలాంగులకు సదరం సర్టిఫికేట్లు, ఇలా అన్ని అంశాల్లో అర్హులైన అవసరంలో ఉన్నవారికి సహాయకారిగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వినుకొండ నియోజకవర్గంలోని నూజెండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) త్రిసభ్య కమిటీ చైర్మన్, పర్సన్ల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పీఏసీఎస్ చైర్మన్‌గా బచ్చు అంజిరెడ్డి, సభ్యులుగా గంగినేని బ్రహ్మయ్య, మందా ఏసు ప్రమాణస్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కష్టపడితే పదవులు వాటంతట అవే వస్తాయి అనడానికి అంజిరెడ్డి, కమిటీ సభ్యులే నిదర్శనం అన్నారు. గడిచిన వైకాపా ప్రభుత్వంలో నిర్బంధాలు లెక్క చేయకుండా తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా వారంతా ఎంతో సమర్థంగా పనిచేశారని, అందుకు గుర్తింపుగానే ఇప్పుడు సొసైటీ పదవులు వరించాయన్నారు. సహకార సంఘాలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన పాలకవర్గానికి ఆయన అభినందనలు తెలిపారు. అయిదేళ్ల వైకాపా పాలనలో సొసైటీలను దోపిడీ చేశారన్న జీవీ దొంగ రుణాలతో వాటిని దివాళ తీయించారన్నారు. నూతన కమిటీ సభ్యులు రానున్న రోజుల్లో ఎరువుల కొరతను సమర్థంగా ఎదుర్కోవాలి. డీఏపీ, యూరియా విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన సూచించారు. వైకాపా 5ఏళ్ల పాలనలో ఒక్క టీచర్ ఉద్యోగం ఇవ్వలేదన్న ఆయన కూటమి వచ్చిన తొలి ఏడాదే మెగా డీఎస్సీతో 16వేలమంది టీచర్లను నియమిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదివే వారిని కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దేలా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ఏడాదిలో 9.34లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని, వాటిద్వారా 9లక్షలమందికి ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. ఇటీవల వినకొండలో నిర్వహించిన జాబ్ మేళాలో 500 మందికి ఉద్యోగాలు వచ్చాయని, ఆరు నెలల్లో ఇంకో 500మందికి ఉద్యోగాలు ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, వినుకొండ వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ, గుర్రపు నాయుడుపాలెం సొసైటీ చైర్మన్ ముంద్రు సుబ్బారావు, లగడపాటి వెంకట్రావు, గంగినేని రాధాకృష్ణ, నాయుకులు, అధికారులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యం



## వినుకొండ రైలుపేటలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూలై 21)**

రాష్ట్రంలోని పేదలు, అల్పాదాయ వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ అమలు, ప్రజల ఆరోగ్య సంరక్షణలో దేశంలో ఏపీ దక్షిణాదిలోనే మొదటి స్థానంలో నిలవడమే అందుకు నిదర్శనంగా తెలిపారు. నిరంతరం ఆస్పత్రుల అభివృద్ధి, వసతు ల కల్పన, ఔషధాలు అందించడం ద్వారా గణనీయమైన మార్పులు తీసుకుని వస్తున్నామన్నా రు. వినుకొండ పట్టణంలోని 11వ వార్డు రైలుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ గ్రామీణ, ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే ఎంతో పురోగతి సాధించిందన్నారు. ఎక్కడికక్కడ ఆస్పత్రుల ఏర్పాటు ద్వారా స్థానిక ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు, టీకాలు, మాతా-శిశు సంరక్షణ, కుటుంబ నియంత్రణ సేవలు అందుబాటులోకి రావడం హర్షణీయం అన్నారు. ప్రజలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. నేషనల్ హెల్త్ మిషన్ క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 150 పీహెచ్‌సీలు ప్రారంభించడం రాష్ట్ర ఆరోగ్య రంగం అభివృద్ధికి కీలకమైన దశగా పేర్కొన్నారు. అంతేగాక, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గతంలో 150వ స్థానంలో ఉన్న రాష్ట్రం ఇప్పుడు 9వ స్థానానికి చేరుకోవడం అభినందనీయమన్నారు. అర్బన్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా పట్టణ పేదలకు మేలు జరుగుతుందని తెలిపారు. మంచి వైద్యులు, మెరుగైన ఔషధాలు, ఆధునిక వసతులతో ప్రభుత్వ ఆస్పత్రులు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వంలో మందులు, ఇంజెక్షన్లు లేక ప్రజలు ఆస్పత్రికి వెళ్లడానికే భయపడేవారని, ఇప్పుడామాటలే లేదు అన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవల్లో ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ప్రతినిత్యం బిల్లులు చెల్లిస్తోందని, ప్రజల ఆరోగ్యభద్రతే తమ లక్ష్యమన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం కూడా అవసరమని, ప్రభుత్వ హాస్పిటళ్ల విస్తరణతో పాటు ఆరోగ్య అవగాహన పెంపుపై కూడా దృష్టి పెడుతున్నామని తెలిపారు. 2027 నాటికి రాష్ట్ర సగటు ఆయుర్దాయం 86 ఏళ్లకు పెంచాలన్నదే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, వైద్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com